క్లుప్తంగా

విధుల్లోకి అంగన్‌వాడీలు



విధుల్లో చేరుతున్నట్లు పీఓ నాగమణికి రాతపూర్వకంగా తెలియజేస్తున్న అంగన్‌వాడీలు

మెంటాడ(గజపతినగరం రూరల్): మండలంలోని రామన్నపేట, మల్లునాయుడుపేట, ముచ్చర్ల గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ సిబ్బంది సోమవారం విధుల్లో చేరారు. ముందుగా ఐసీడీఎస్ పీఓ నాగమణిని కలిసి రాతపూర్వకంగా తెలియజేశారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్



క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టులు అందజేస్తున్న సూర్యనారాయణ రాజు

గుర్ల: క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు అన్నారు. మండలం లోని కెల్ల గ్రామంలో 'ఆడుదాం–ఆంధ్రా' టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు సోమవారం స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ప్రభుత్వం' ఆడుదాం– ఆంధ్రా' పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైస్ సర్పంచ్ కొంచాడ ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి జగన్, నాయకులు కెల్ల సురేష్, కెల్ల పైడిరాజు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు పరుగు పోటీలు



జశ్వంత్‌కు మెడల్, సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంఈఓలు విమలమ్మ,సాయిచక్రధర్

గజపతినగరం:'ఆడుదాం–ఆంధ్రా'లో భాగంగా మండల కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు సోమవారం పరుగు పోటీలు నిర్వహించారు.ప్రథమస్థానంలో నిలిచిన ఎం.జశ్వంత్‌కు ఎంఈఓలు ఎస్.విమలమ్మ, సాయిచక్రధర్ భవితా కేంద్రంలో మెడల్, సర్టిఫికెట్ అందజేశారు.ఐఈఆర్టీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత వివేకానంద



విజేతలకు వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలు అందజేస్తున్న నిర్వాహకులు, ఉపాధ్యాయులు

చీపురుపల్లిరూరల్: స్వామి వివేకానంద యావత్తు ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత అని ఆశయయూత్ అసోసియేషన్ అధ్యక్షు డు రెడ్డి రమణ అన్నారు. స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా మెట్టపల్లి ఉన్నత పాఠశాలలో ఆశయ యూత్,సెషన్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం ప్రతిభా పోటీలు నిర్వహించారు. విజేతలకు వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు. హెచ్‌ఎం విజయ్‌కుమార్, సెషన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామసాయి పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు



వలంటీర్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు,జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

బొండపల్లి: గొట్లాం సచివాలయం పరిధిలో నూతనంగా నియమితులైన ఇద్దరు గ్రామ వలంటీర్లకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లా చలంనాయుడు సోమవారం నియామక పత్రాలు అందజేశారు. బాధ్యతగా విధులు నిర్వర్తించాలని వారికి సూచించారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్‌ు పాల్గొన్నారు.

నేడు రామస్వామిపేటలో వైద్యశిబిరం

వేపాడ: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగారామస్వామిపేటలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఈఓపీఆర్డీ జి.ఉమ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు శిబిరం నిర్వహిస్తామని, సచివాలయ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రేపటి నుంచి మండలస్థాయి పోటీలు

దత్తిరాజేరు: 'ఆడుదాం–ఆంధ్రా' మండల స్థాయి పోటీలు ఈనెల 10 వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ స్థాయిలో పోటీలు పూర్తయ్యాయని, అక్కడ విజయం సాధించిన వారికి మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

సందడే.. సందడి

- పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



చీపురుపల్లి: చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో భోగి మంట చుట్టూ నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఎస్.కోట,గజపతినగరం,చీపురుపల్లి నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు.విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో పాటు హరిదాసు, గంగిరెద్దులవాడు, జంగమదేవర, కొమ్మదాసర్లు, సోదమ్మల వేషధారణలతో అలరించారు. పాఠశాలల్లో సంప్రదాయ వేషధారణ, రంగవల్లులు, పండుగల ప్రాముఖ్యత వంటి అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. గొబ్బెమ్మలు పెట్టి పాటలు పాడారు. భోగి మంటలు వేసి వాటి చుట్టూ నృత్యాలు చేశారు. అలాగే కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు గాలిపటాలను ఎగురు వేశారు.

– సాక్షి నెట్‌వర్క్



గజపతినగరం: జిన్నాం హైస్కూల్‌లో కోలాటం ఆడుతున్న విద్యార్థినులు



జామి: జామిలోని అల్లువీధి ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాల సందడి



కొత్తవలస: కొత్తవలస హైస్కూల్‌లో భోగి మంట వద్ద నృత్యం చేస్తున్న విద్యార్థినులు



మెరకముడిదాం: భైరీపురం ఉన్నత పాఠశాలలో భోగి మంట చుట్టూ తిరుగుతున్న విద్యార్థులు



వేపాడ: విక్టరీ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



కొత్తవలస: రవీంద్రభారతి స్కూల్‌లో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



శృంగవరపుకోట: ఎస్.కోట సర్వేపల్లి స్కూల్‌లో భోగి మంట చుట్టూ నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు



లక్కవరపుకోట: కొట్యాడ హైస్కూల్‌లో భోగి మంట వద్ద సందడి చేస్తున్న విద్యార్థులు



మెరకముడిదాం: గర్భాం ఉన్నత పాఠశాలలో గాలిపటాలు ఎగురవేస్తున్న విద్యార్థులు



వేపాడ: ఆకులసీతంపేట ప్రాథమిక పాఠశాలలో వేసిన భోగి మంట



చీపురుపల్లి: చీపురుపల్లి బాలుర హైస్కూల్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినిలు



గజపతినగరం: మరుపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థినుల వేసిన ముగ్గును తిలకిస్తున్న ఉపాధ్యాయులు



గజపతినగరం: జిన్నాం హైస్కూల్‌లో హరిదాసులు, సోదమ్మల వేషాధారణతో విద్యార్థులు



వేపాడ: జాకేరు ప్రాథమిక పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



జామి: జామిలోని అల్లువీధి పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ జయశ్రీ



గజపతినగరం: మరుపల్లి మోడల్ స్కూల్‌లో భోగిమంట వద్ద ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు

సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చలం నాయుడు

బొండపల్లి: మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలని ఎంపీపీ చల్లా చలం నాయుడు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎం.కొత్తవలస సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు మాట్లాడుతూ ధాన్యం కొను గోలుకు సంబంధించి మండలంలోని మిల్లర్లు రైతుల నుంచి క్వింటాల్‌కు 5 కిలోల ధాన్యం అదనం గా డిమాండ్ చేస్తున్నారని సీఎస్‌డీటీ రవిశంకర్ దృష్టికి తీసుకు వచ్చారు. కెరటాం మిల్లులో ధాన్యం తూకం వేసే వేబ్రిడ్జిలో తేడా ఉంద ని చర్యలు తీసుకోవాలని గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ సభలో ప్రస్తావించారు. దీనిపై తహసీల్దార్ డి.జి.ఎం.ఎస్.ప్రసాదరావు, ప్రసాదరావు స్పందిస్తూ సమస్యను లీగల్, మెట్రాలజీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గొట్లాం ఆయుర్వేద ఉప కేంద్రాన్ని బొండ పల్లి పీహెచ్‌సీకి తరలించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ రమణ కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతామని సీహెచ్‌ఓ రాజ్‌గోపాల్ తెలిపారు. జగనన్న లేవుట్లలో ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభించని వారి పట్టాలను రద్దు చేస్తామని, త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలని గృహనిర్మాణశాఖ ఏఈఈ గంగాధర్ కోరారు.

వీఆర్‌ఓకు షోకాజ్ నోటీసులు జారీ చేయండి

కెరటాం మిల్లులో కస్టోడియన్ అధికారిగా నియమించిన నెలివాడ వీఆర్‌ఓ దివ్యప్రభాకరరావుకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు తహసీల్దార్ ప్రసాదరావు సభకు తెలిపారు. ధాన్యం విక్రయాల్లో రైతులకు తలెత్తే ఇబ్బందులను పరిష్కరించేందుకు వీఆర్‌ఓ దివ్యప్రభాకరరావును నియమించగా, ఆయన రైతులకు అందుబాటులో ఉండ డం లేదని పలువురు రైతుల నుంచి ఫిర్యాదులు అందడంతో పాటు సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఈ విషయాన్ని లేవనెత్తారు. దీంతో తహసీల్దార్ స్పందిస్తూ వీఆర్‌ఓకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీటీని ఆదేశించారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఎంపీడీఓ వై.వి. రాజేంద్రప్రసాద్, ఏఓ డి.వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏఈఈ శంకరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం

- అర్హతే ప్రామాణికంగా పథకాల మంజూరు
- ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను రూ. 3వేలకు పెంచాం
- ఎమ్మెల్యే అప్పలనరసయ్య



వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బోనంగి గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్ల డబ్బులు సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను సీఎం జగన్ రూ.3 వేలుకు పెంచారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే అవ్వా,తాతలు, వితంతువులు, దివ్యాంగులకు రూ.3 వేలు పింఛన్ అందుతోందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్లు తలుపు తట్టి పింఛన్ డబ్బులను ఠంచన్‌గా అందిస్తున్నారని పేర్కొన్నారు. నవరత్నాల పథకాల అమలుతో పాటు అనేక విధాలుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదలకు మంచి చేస్తుంటే టీడీపీ నాయకులు చూసి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పనిలో పెట్టకుండా బడికి పంపించాలనే ఉద్దేశంతో అమ్మఒడి పథకాన్ని సీఎం జగన్ ప్రవేశపెట్టారని,పిల్లలకుబ్యాగులు, యూనిఫాం దుస్తులు,బ్యాగులు, నోట్ పుస్తకాలు, బూట్లు, బెల్టులు అందజేస్తున్నామని చెప్పారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చామని తెలిపారు.గజపతినగరం నియోజకవర్గంలో రూ. 750 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. డ్వాక్రా మహిళలకు ఇప్పటికే మూడు దఫాలుగా రుణమాఫీ చేశామని, మరో దఫా మాఫీ డబ్బులను ఈనెల23వ తేదీన ప్రభుత్వం జమ చేయనుందని చెప్పారు ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రంధి రామునాయుడు, ఎంపీటీసీ శివ భారతి, సర్పంచ్ సోంబాబు,ఉప సర్పంచ్ జగన్నాథం, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎం.ఎల్.ఎస్.రాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ పి.నారాయణమూర్తి, ఏఎంసీ డైరెక్టర్ గనివాడ సన్యాసినాయుడు, ఎంపీడీఓ వై.భవాని, తహసీల్దార్ పి. నీలకంటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పింఛన్ ఏపీలోనే ఎక్కువ

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



కొత్తవలస: రాజుపాత్రునిపాలెంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



వేపాడ: బల్లంకిలో పింఛన్ అందుకుంటున్న వృద్ధులు



గజపతినగరం: పురిటిపెంటలో నూతన పింఛన్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ తవుడు, ఎంపీపీ జ్ఞానదీపిక, తదితరులు



బొండపల్లి: గొల్లుపాలెంలో పింఛను డబ్బులు అందజేస్తున్న నాయకులు



గజపతినగరం: కాలంరాజుపేటలో లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న నాయకులు

కొత్తవలస: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క అంధ్రప్రదేశ్‌లోనే వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు సామాజిక పింఛన్‌రూ.3వేలు అందుతోందని, ఈఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస మేజర్ పంచాయతీలోని రాజుపాత్రునిపాలెం గ్రామంలో 509 మంది లబ్ధిదారులకు సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పింఛన్ మంజూరు కావాలంటే ఎన్నో సిఫార్సులతో పాటు జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సి వచ్చేదని గుర్తు చేశారు. జగనన్న ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులకు పింఛన్‌లతో పాటు పథకాలు అందుతున్నాయన్నారు. సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి వెంకటరావు,వైస్ ఎంపీపీ శ్రీను, వేపాడ మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సంక్షేమ పాలన

గజపతినగరం: రాష్ట్రంలో అవినీతి రహిత సంక్షేమ పాలన సాగుతోందని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ గార తవుడు అన్నారు. గజపతినగరం మండలం పురిటిపెంట గ్రామసచివాలయాలు– 1, 2 పరిధిలో 771 మందికి సోమవారం పింఛన్ పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, స్థానిక సర్పంచ్ శొంఠ్యాన విజయలక్ష్మి, వైస్ సర్పంచ్ మండల సురేష్, పురిటిపెంట–1, 2 ఎంపీటీసీలు మండల సూర్యకళ,రేగలత, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆది నారాయణ, నాయకులు రేగ సురేష్,నేతేటి రమణ,బైరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

కాలంరాజుపేటలో ..

గజపతినగరం మండలం కాలంరాజుపేటలో నూతన పింఛన్‌లను లబ్ధిదారులకు జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు సోమవారం పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

బల్లంకిలో ..

వేపాడ: బల్లంకిలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు గ్రామపెద్దలు, వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం పంపిణీ చేశారు.

గొల్లుపాలెంలో..

బొండపల్లి: గొల్లుపాలెంలో లబ్ధిదారులకు పింఛన్లను మండల జేసీఎస్ ఇన్‌చార్జి పల్లి రఘు,నాయకులు తొత్తడి సత్తిబాబు సోమవారం పంపిణీ చేశారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ అపర్ణ పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం కోసం సర్వే



సర్వే చేస్తున్న తోటపల్లి ప్రాజెక్ట్ అధికారులు

చీపురుపల్లిరూరల్: మండలంలోని రామలింగాపురం–పుర్రేయవలస గ్రామాల మధ్య తోటపల్లి కుడి కాలువ వద్ద ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు అధికారులు సోమవారం సర్వే చేశారు. ఇటీవల రామలింగాపురంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో రామలింగాపురం, పుర్రేయవలస గ్రామాల రైతులు విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణను కలిసి ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తమ గ్రామాలకు చెందిన సుమారు 200 ఎకరాల భూమి తోటపల్లి కుడికాలువ నిర్మాణంలో పోయిందని, మిగిలిన భూములకు కాలువ ద్వారా సాగునీరు అందడం లేదని, ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేస్తే తమకు మేలు జరుగుతుందని రైతులు మంత్రికి వివరించారు.రైతుల అభ్యర్థన మేరకు ఎత్తిపోతల పథకం ఏర్పాటు సాధ్యాసాధ్యలపై అధికారులతో సర్వే చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి ఆదేశాలతో తోటపల్లి డీఈఈ నవీన్,జేఈఈ కృష్ణప్రసాద్, క్రాంతి సర్వే నిర్వహించారు.అధికారుల వెంట మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు అనంతం, రైతులు ఉన్నారు.

సోషల్ ఆడిట్‌కు సిద్ధం కావాలి



ఉపాధి సిబ్బంది, అధికారులతో సమావేశమైన ఏపీడీ శారదాదేవి

లక్కవరపుకోట: ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి 31వ తేదీ వరకు నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ(సోషల్ ఆడిట్)కి అధికారులు సిద్ధం కావాలని ఆశాఖ ఏపీడీ శారదాదేవి సూచించారు. స్థాని క మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, మండల అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ చేపట్టనున్నట్లు తెలిపారు. సంబంధిత రికార్డులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ రూపాయికి లెక్క చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఉపాధి పనులపై పూర్తిస్థాయిలో రికార్డులను సిద్ధం చేసి ఆడిట్‌కు సహకరించాలని కోరారు.ఎంపీడీఓ కె.రూపేష్, పీఆర్ జేఈ వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

మెరకముడిదాం: స్థానిక శాఖా గ్రంథాలయానికి మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు, ధీర ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్ పోటీ పరీక్షల పుస్తకాలను వితరణ చేశారు. గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారికి పుస్తకాలను ధీర ఫౌండేషన్ ప్రతినిధులు సోమవారం అందజేశా రు. రాష్ట్ర క్షత్రియ పరిషత్ సభ్యుడు కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలను ధీర ఫౌండేషన్ గ్రంథాలయాలకు అందజేస్తుండడం అభి నందనీయమన్నారు.

జగనే మళ్లీ సీఎం కావాలని బైక్ యాత్ర



బైక్ యాత్ర చేస్తున్న సన్యాసిరావును అభినందిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని కాంక్షిస్తూ శ్రీకాకుళం జిల్లా గారకు చెందిన గొర్లె సన్యాసిరావు బైక్ యాత్ర చేస్తున్నారు. మండలంలోని బోనంగి గ్రామానికి సోమవారం ఆయన చేరుకుని, గజ పతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యను కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో నూ బైక్ యాత్ర చేసి సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రచారం చేయనున్నట్లు చెప్పారు. ఎంపీపీ పీరు బండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, నాయకులు, నారాయణమూర్తి రాజు, పట్నాన వెంకటరమణ, చిన్న, జగన్నాథం ఆయన్ని అభినందించారు.